RNI-TELTEL/2017/72695

3 జూలై 2023

# శుభ తెలంగాణ

సోమవారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :118

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## కాంగ్రెస్ జనగర్జన సభకు ప్రభుత్వమే అడ్డంకులు సృష్టించడం సరికాదు



- ఖమ్మంలో కాంగ్రెస్ జనగర్జన సభ
- హాజరవుతున్న రాహుల్ గాంధీ
- డబ్బులు కడతామన్నా ఆర్టీసీ బస్సులు ఇవ్వడంలేదన్న కోమటిరెడ్డి
- ఇతర వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్నారని ఆరోపణ
- ఏం జరిగినా ప్రభుత్వానిదే బాధ్యత అని స్పష్టీకరణ

వివరాలు 2లో..





# బీజేపీ ఖతం

## రాహుల్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన పొంగులేటి తదితరులు

- ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ జనగర్జన సభ
- హాజరైన రాహుల్ గాంధీ
- భట్టి, సీతక్కలను అభినందించిన రాహుల్
- తెలంగాణ స్వప్నాన్ని బీఆర్ఎస్ ధ్వంసం చేసిందని విమర్శలు
- బీజేపీ బీ టీమ్ బీఆర్ఎస్ అని వ్యాఖ్యలు
- కర్ణాటకలో బీజేపీని ఓడించినట్లు తెలంగాణలో బీఆర్ఎస్ ను ఓడిస్తామని ధీమా
- తెలంగాణలో బీజేపీ చతికిలపడిందని వెల్లడి

ఖమ్మం (శుభ తెలంగాణ): ఖమ్మం గడ్డపై జనగర్జన సభకు విచ్చేసిన భారీ జనసందోహాన్ని చూసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉత్సాహంగా ప్రసంగించారు. రాహుల్ హిందీలో ప్రసంగిస్తుండగా, ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలుగులోకి అనువదించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఖిల్లా అని అభివర్ణించారు. మీ మనసుల్లో, మీ రక్తంలో కాంగ్రెస్ ఉందని అన్నారు. పీపుల్ మార్చ్ చేసిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను అభినందిస్తున్నట్టు తెలిపారు. భట్టి వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి పేదలకు భరోసా ఇచ్చారని కొనియాడారు. ఈ సభ ద్వారా పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతం పలుకుతున్నానని తెలిపారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వస్తున్నందుకు పొంగులేటికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని వివరించారు. పొంగులేటి పులిలా పోరాడుతున్నారని అభినందించారు. ఒకప్పుడు తెలంగాణ అనేది పేదలకు, రైతులకు, అందరికీ ఓ స్వప్నంలా ఉండేదని... కాంగ్రెస్ పార్టీ సాకారం చేసిన ఆ స్వప్నాన్ని బీఆర్ఎస్ పార్టీ తొమ్మిదేళ్ల పాటు ధ్వంసం చేసిందని రాహుల్ గాంధీ విమర్శించారు. కేసీఆర్ తెలంగాణకు తానో రాజులా భావిస్తుంటారని, తెలంగాణ రాష్ట్రాన్ని ఆయన తన జాగీరు అనుకుంటున్నారని విమర్శించారు. "ఇందిరమ్మ పేదలకు ఇచ్చిన భూములను కేసీఆర్

వివరాలు 2లో..

## చింతించడం లేదు.. ఇది కొత్త కాదు..

### తిరుగుబాటుపై శరద్ పవార్ కీలక వ్యాఖ్యలు..



హైదరాబాద్(శుభ తెలంగాణ): నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎ న్సీపీ)లో అజిత్ పవార్ తిరుగుబాటుపై ఆ పార్టీ చీఫ్ శరద్ పవార్ స్పందించారు. ఇది కొత్త కాదని, 1980లో పార్టీ పెట్టిన సమయంలో 58 మంది ఎమ్మెల్యే లు గెలిస్తే చివరకు 6 మంది మిగిలారని.. అయినా కూడా తాను పార్టీని బలపరిచానని అన్నారు. పార్టీ మారిన వారంత తర్వాత ఓడిపోయారని గుర్తు చేశారు. మళ్లీ పార్టీని బలోపేతం చేస్తానని, తిరుగుబాటు నేతలపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలంతా కలిసి నిర్ణయం తీసుకుంటారని శరద్ పవార్ అన్నారు.

వివరాలు 2లో..

## తాగునీరు, సాగునీటికి లోటు రాకుండా చర్యలు చేపట్టాలె



హైదరాబాద్(శుభ తెలంగాణ): దేశవ్యాప్తంగా నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో. .తెలంగాణలో అలాంటి పరిస్థితి రానీయకుండా కాళేశ్వరం సహా, గోదావరి, కృష్ణా నదుల మీదున్న ప్రాజెక్టుల నుంచి నీటిని ఎప్పటికప్పుడు ఎత్తిపోస్తూ, రిజర్వాయర్లలో నీటి నిల్వలుండేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వర్షాపాతం, ప్రాణహిత తదితర నదుల్లో ప్రవహిస్తున్న నీటి లభ్యత, రాష్ట్రంలోని రిజర్వాయర్లలోని నీటి నిల్వలు, ప్రస్తుతం కొనసాగుతున్న విద్యుత్ డిమాండు తదితర పరిస్థితుల పై మంత్రులు,

వివరాలు 2లో..

## ఎవడ్రా మమ్మల్ని ఆపేది?



- పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తల్లా ప్రవర్తిస్తున్నారన్న రేణుకా చౌదరి
- బారికేడ్లు పెడితే భయపడిపోయి ఆగిపోతామా అని ప్రశ్న
- మీటింగ్‌కు వెళ్లొద్దని ప్రజలకు డబ్బులిచ్చి అడుక్కుంటున్నారంటూ ఎద్దేవా

వివరాలు 2లో..

## కేజ్రీవాల్ కు దుబాయ్ లో 3 ఫ్లాట్లు ఉన్నాయి..

### సుఖేష్ చంద్రశేఖర్ మరోసారి తీవ్ర ఆరోపణలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): పలు ఆర్థిక మోసాలకు పాల్పడి ఢిల్లీలోని మండోలీ జైలులో శిక్ష అనుభవిస్తోన్న సుఖేష్ చంద్రశేఖర్ చంద్రశేఖర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ లోని ఫార్మా కాంట్రాక్టర్ నుంచి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్‌కు ముడుపులు అందాయని ఆరోపించారు. 2020లో ఫార్మా

వివరాలు 2లో..

## ఇక కేసీఆర్ పతనం ప్రారంభమైనట్టే




- ఖమ్మంలో కాంగ్రెస్ జనగర్జన సభ
- ఖమ్మం వచ్చిన గద్దర్
- కేసీఆర్ పాలనలో అడుగడుగునా నిర్బంధాలేనని వెల్లడి
- ప్రజలు ఆంక్షలను ఛేదించుకుని బయటికి రావాలని పిలుపు

వివరాలు 2లో..

## వరంగల్ వచ్చే ముందు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పండి

- ప్రధాని మోదీని డిమాండ్ చేసిన తెలంగాణ మంత్రి
- ములుగులో ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు ఇంకెప్పుడంటూ ప్రశ్న
- కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామన్న హామీని గుర్తుచేసిన మంత్రి



వివరాలు 2లో..

# ఏడాది కిందట శివసేన.. ఇప్పుడు ఎన్సీపీ..!

- మొదటి పేజి తరువాయి

మరింత బలమొచ్చి చేరింది. 2022 జూన్ 21న శివసేనలో చీలికకు బీజం పడింది. తన వర్గం ఎమ్మెల్యేలతో కలిసి గుజరాత్‌లోని సూరత్‌కు ఏక్‌నాథ్ షిండే వెళ్లిపోయారు. తర్వాత అస్సాంలోని గువహతికి వెళ్లారు. షిండే వర్గంలోకి వెళ్లే ఎమ్మెల్యేల సంఖ్య పెరిగిపోయింది. 10 రోజుల హైడ్రామా తర్వాత శివసేన%--%ఎన్సీపీ%--%కాంగ్రెస్ ఆధ్వర్యంలోని మహా వికాస్ అఘాఢీ ప్రభుత్వం కూలిపోయింది. తర్వాత జరిగిన పరిణామలతో ఎన్నికల గుర్తును కూడా ఉద్ధవ్ థాక్రే వర్గం కోల్పోయింది. సరిగ్గా ఏడాది తర్వాత ఎన్సీపీపై దెబ్బపడింది. ఈ రోజు 29 మందితోపాటు వెళ్లి షిండే సర్కారుకు అజిత్ పవార్ మద్దతు పలికినట్లు తెలుస్తోంది. సాయంత్రానికల్లా డిప్యూటీ సీఎంగా అజిత్ పవార్ ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ .. అజిత్‌కు సొంత బాబాయే కావడం గమనార్హం. నిజానికి అజిత్ పవార్ ఇలా చీలిక తీసుకురావడం ఇదే తొలిసారి కాదు. గతంలోనూ ఒకసారి ఇలాంటి ప్రయత్నమే చేశారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకీ మెజారిటీ సీట్లు రాలేదు. బీజేపీ, శివసేన కలిసి పోటీ చేసి.. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సినన్ని సీట్లు గెలిచినా శివసేన తర్వాత మాట మార్చింది. దీంతో ఒకరిద్దరు ఎమ్మెల్యేలతో పాటు వెళ్లి.. బీజేపీకి అజిత్ పవార్ మద్దతు ప్రకటించారు. ఫడ్నవీస్ సీఎంగా, అజిత్ డిప్యూటీ సీఎంగా ప్రమాణం చేశారు. కానీ శరద్ పవార్ మంత్రాంగంతో అజిత్ వెనక్కి తగ్గారు. మరి ఈ సారి ఏమవుతుందో?

# కేజ్రీవాల్ కు దుబాయ్ లో 3 ఫ్లాట్లు ఉన్నాయి..

- మొదటి పేజి తరువాయి

కాంట్రాక్టర్ నుంచి అందిన ముడుపులతో సీఎం అరవింద్ కేజ్రీవాల్ దుబాయ్ లో మూడు అపార్ట్‌మెంట్లను కూడా కొనుగోలు చేశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వారం రోజుల క్రితం మూడు అపార్ట్‌మెంట్లను కేజ్రీవాల్ అత్యవసరంగా అమ్మకానికి పెట్టారన్నారు. ఈ మేరకు సుఖేష్ చంద్రశేఖర్ జైలు నుంచి మరో లేఖవిడుదల చేశారు. తన తరపు న్యాయవాది అనంత మాలిక్ ద్వారా ఈ లేఖ విడుదల చేశారు.

‘కేజ్రీవాల్ జీ, 2020లో హైదరాబాద్ లోని ఫార్మా కాంట్రాక్టర్ నుంచి మీరు అందుకున్న కమీషన్లతో నా ద్వారా కొనుగోలు చేసిన జుమైరా పామ్స్ లో ని మూడు అపార్ట్మెంట్లను అత్యవసరంగా 65 మిలియన్ దిర్హామ్స్ (ఏఈడీ)కు అమ్మమని మీరు దుబాయ్ లోని మీ సహచరుడు మనోజ్ జైన్ను కోరినట్లు నాకు తెలిసింది అంటూ సుఖేష్ లేఖలో పేర్కొన్నరు. “మీరు నిజం మాట్లాడరు కాబట్టి, నాకు, సత్యేందర్ జైన్ కు మధ్య జరిగిన మూడు పేజీల వాట్సాప్ చాట్లను విడుదల చేస్తాను. ఇందులో దుబాయ్ లోని మూడు అపార్ట్మెంట్ల కొనుగోలు లావాదేవీలు ఉన్నాయి. ” అని రాసుకొచ్చారు. వచ్చే ఏడు రోజుల్లో ఈడీ (ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్), యాంటీ కరప్షన్ విజిలెన్స్ కు కూడా ఒక కాపీని పంపుతాని సుఖేష్ తన లేఖలో పేర్కొన్నారు. ఢిల్లీలోని న్యాయపాలనకు సంబంధించిన అంశాలను తరచూ లేవనెత్తే కేజ్రీవాల్, ఆయన భాగస్వాములు తనకు, తన కుటుంబానికి ముప్పు తెస్తున్నారని చంద్రశేఖర్ లేఖలో పేర్కొన్నారు.

**నా తల్లిని కేజ్రీవాల్ సహాయకుడు బెదిరించాడు: సుఖేష్ చంద్రశేఖర్**

ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ సన్నిహితుడు తన తల్లిని బెదిరించాడని సుఖేష్ చంద్రశేఖర్ ఆరోపించారు. “నేను ఇలాంటి చర్యలు ఆపకపోతే నా ఆహారంలో విషం కలుపుతానని బెదిరించారు. కేజ్రీవాల్ నాపై, నా కుటుంబంపై మీరు చేస్తున్న ఒత్తిడికి మీరు గట్టి సమాధానం అందుకుంటారు. మీరు ఖచ్చితంగా తీహార్ క్లబ్‌లో చేరుతారన్న విషయం మర్చిపోవద్దు అంటూ సుఖేష్ అన్నారు .

అంతకుముందు ద

మే 6న, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నివాసంలో ఉన్న విలాసవంతమైన గృహోపకరణాలకు నిధులు సమకూర్చినట్లు పేర్కొంటూ జైలు శిక్ష అనుభవిస్తున్న నిందితుడు సుఖేష్.. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు లేఖ పంపారు. మండోలి జైలులో ఉన్న చంద్రశేఖర్.. విలాసవంతమైన గృహోపకరణాల కోసం తాను వ్యక్తిగతంగా డబ్బు చెల్లించానని, జైలులో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నాయకుడు సత్యేందర్ జైన్‌తో పాటు కేజ్రీవాల్ స్వయంగా ఎంపిక చేశారని ఆరోపించారు.

# బీజేపీ ఖతం

- మొదటి పేజి తరువాయి

లాక్కున్నారు. ఈ భూములు కేసీఆర్ వి కావు... మీవి. టీఆర్ఎస్ ఏకంగా తన పేరే మార్చుకుంది. పార్లమెంటులో బీజేపీకి బీ టీమ్ లా పనిచేసింది. రైతుల బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తే, ఆ బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు పలికింది. ప్రధాని మోదీ ఏ నిర్ణయం తీసుకున్నా ఈ ముఖ్యమంత్రి దాన్ని సమర్థిస్తున్నాడు. ఈ ముఖ్యమంత్రి రిమోట్ కంట్రోల్ మోదీ చేతుల్లో ఉంది. కేసీఆర్ స్కాములన్నీ మోదీకి తెలుసు. ధరణి భూముల సమస్యను భారత్ జోడో యాత్ర సందర్భంగా తెలుసుకున్నా. మిషన్ భగీరథలో కోట్లు దోచుకున్నారు. కాళేశ్వరం ప్రాజక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగింది. అన్ని విధాలుగా ప్రజలను దోచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఐదు అంశాలతో వరంగల్ డిక్లరేషన్ చేసింది. దాని తర్వాత హైదరాబాద్ లో యూత్ డిక్లరేషన్ చేసింది. ఈ ఖమ్మం సభ ద్వారా ఓ చారిత్రాత్మక నిర్ణయం ప్రకటిస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వృద్ధులకు, వితంతువులకు రూ.4 వేల పెన్షన్ ఇస్తాం. ఈ నిర్ణయం పేదల జీవితాల్లో మార్పు తెస్తుందని భావిస్తున్నాం. ఆదివాసీలకు పోడు భూములపై పూర్తి హక్కులు కల్పిస్తాం. ఇటీవలే కర్ణాటకలో ఎన్నికలు జరిగాయి. అక్కడ నిరుపేదల వ్యతిరేక ప్రభుత్వం ఉండేది. ఆ అవినీతి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ ఓడించింది. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి ప్రతి కుటుంబం అండగా నిలిచింది. గతంలో, తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య ముక్కోణపు పోటీ అనేవాళ్లు. ఇప్పుడా పరిస్థితి లేదు. బీజేపీ ఎప్పుడో ఖతమ్ అయిపోయింది. ఏమైందో తెలియదు కానీ, బీజేపీ బండికి నాలుగు టైర్లు పంక్చర్ అయ్యాయి. పోటీ అంతా బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యనే. కర్ణాటకలో ఎలాగైతే బీజేపీని ఓడించామో, ఇక్కడ తెలంగాణలో బీజేపీకి బీ టీమ్ గా ఉన్న బీఆర్ఎస్ ను కూడా అలాగే ఓడించబోతున్నాం. ఇటీవల ఢిల్లీలో విపక్షాల సమావేశం జరిగింది. ఆ సమావేశానికి బీఆర్ఎస్ వస్తే మేం సమావేశానికి హాజరు కాబోమని స్పష్టంగా చెప్పాం. నేతల కోసం కాంగ్రెస్ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయి. మా ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చినవారు ఎవరైనా రావొచ్చు” అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

**పొంగులేటికి కాంగ్రెస్ కండువా కప్పిన అగ్రనేత**

ఖమ్మం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు జనగర్జన సభకు పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరయ్యారు. ఆయన విమానంలో గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకుని, అక్కడ్నించి హెలికాప్టర్ లో ఖమ్మం వచ్చారు. హెలిప్యాడ్ నుంచి ఓపెన్ టాప్ వాహనంలో ప్రజలకు అభివాదం చేస్తూ సభావేదిక వద్దకు చేరుకున్నారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తదితర కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీకి ఘనస్వాగతలం పలికారు. పాదయాత్ర పూర్తిచేసుకుని వచ్చిన భట్టిని రాహుల్ అభినందించారు. అటు, ఎమ్మెల్యే సీతక్కను కూడా భుజం తట్టి అభినందించారు. రాహుల్ రాకతో సభా ప్రాంగణం వద్ద కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు. ఇక, సభావేదికపై పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. పొంగులేటితో పాటు ఇంకా మరికొందరు నేతలకు కూడా కాంగ్రెస్ కండువా కప్పారు. ఈ చేరికల కార్యక్రమాన్ని రేవంత్ రెడ్డి ఉత్సాహంగా నడిపించారు. అంతకుముందు, సభావేదికపైకి చేరుకున్న రాహుల్ గాంధీని ప్రజా వాగ్గేయకారుడు గద్దర్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని ముద్దాడారు.

# తాగునీరు, సాగునీటికి లోటు రాకుండా చర్యలు చేపట్టాలె

- మొదటి పేజి తరువాయి

అధికారులతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో తాగునీరు, సాగునీటికి లోటు రానీయకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులోని నీటి లభ్యతా వివరాలను సీఎం కేసీఆర్ కు ఆయా శాఖల ఉన్నతాధికారులు వివరించారు. రాష్ట్రంలో తాగునీటికి ప్రాధాన్యతనిచ్చి గోదావరి, కృష్ణా నదుల పరిధిలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. ఈ దిశగా ఇరిగేషన్ శాఖ, విద్యుత్ శాఖ సమన్వయంతో పనిచేయాలని, చుక్క చుక్క ఒడిసిపట్టి, ప్రజలకు నీటిని అందించాలని సూచించారు. అదే సందర్భంలో ప్రాణహిత ద్వారా చేరుకుంటున్న జలాలను ఎప్పటికప్పుడు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టుల ద్వారా ఎత్తిపోస్తూ, మిడ్ మానేర్ ను నింపాలన్నారు. అక్కడి నుంచి లోయర్ మానేర్ డ్యాంకు సగం నీళ్ళను, పునరుజ్జీవన వరద కాలువ ద్వారా ఎస్సారెస్పీకి సగం నీళ్ళను ఎత్తిపోయాలన్నారు. తద్వారా కాళేశ్వరం చివరి ఆయకట్టు సూర్యాపేట దాకా, ఎస్సారెస్పీ ఆయకట్టుకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. అదే సందర్భంలో ఇప్పటికే కురిసిన వానలకు పత్తి, తదితర విత్తనాలు వేసిన ప్రాంతాల్లో, వర్షాభావ పరిస్థితుల్లో మొలకలెత్తకుండా ఎండిపోయిన నేపథ్యంలో తిరిగి రైతులు విత్తుకునే పరిస్థితులున్నాయని, అటువంటి పరిస్థితుల్లో విత్తనాలు, ఎరువులు తిరిగి అందించగలిగే విధంగా “కంటిన్ జెన్సీ ప్లాన్” సిద్ధం చేసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ఈ దిశగా ప్రతి రోజు మినట్ టు మినట్ రిపోర్టును సీఎం కార్యాలయానికి ప్రతి రోజు ఉదయాన్నే అందజేయాలని, ఇరిగేషన్ శాఖ, వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖ, పంచాయతీరాజ్ శాఖల నుంచి వ్యవసాయం, తాగునీరు, సాగునీరు పంపిణీకి సంబంధించి వస్తున్న రిపోర్టులను అనుసరించి సీఎం కార్యాలయం సంబంధిత ప్రాంతాల మంత్రులు, ప్రజాప్రతినిధులకు ఎప్పటికప్పుడు ఆదేశాలిస్తూ, అప్రమత్తం చేస్తుందనీ, తద్వారా ఎటువంటి సమస్య తలెత్తకుండా సమన్వయం చేస్తామని సీఎం తెలిపారు.

# చింతించడం లేదు.. ఇది కొత్త కాదు..

- మొదటి పేజి తరువాయి

పార్టీ అధ్యక్షుడిగా నేను ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరేలకు కీలక బాధ్యతలు అప్పటించినా, వారు ఆ బాధ్యతనలను నిర్వర్తించలేదని..అందుకే వారిపై చర్యలు తీసుకోవాలని వెల్లడించారు. మా ప్రధాన బలం సామన్య ప్రజలే అని.. రాబోయే రెండు మూడు రోజుల్లో పరిస్థితిని గమనించి కాంగ్రెస్, ఉద్ధవ్ ఠాక్రేలతో కలిసి చర్చిస్తానని అన్నారు. ఇప్పటికే తనకు చాలా మంది నుంచి ఫోన్లు వచ్చాయని.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, డబ్ల్యూబీ సీఎం మమతా బెనర్జీ తదితరులు నాకు ఫోన్ చేశారని చెప్పారు. ఈ రోజు జరిగిన దానికి చింతించడం లేదని అన్నారు. రేపు వైబీ చవాన్(మహారాష్టర మాజీ సీఎం) ఆశీర్వాదం తీసుకుని, బహిరంగ సభ నిర్వహిస్తామని వెల్లడించారు. ఎన్సీపీ నేతల్లో కొందరు మంత్రులగా ప్రమాణం చేసినందుకు సంతోషిస్తున్నానని.. అయితే రెండు రోజుల క్రితం ప్రధాని నరేంద్రమోడీ ఎన్సీపీ గురించి మాట్లాడుతూ.. ఎన్సీపీ ఫినిష్ పార్టీ అని చెప్పారని శరద్ పవార్ గుర్తు చేశారు. ఆయన ఎన్సీపీపై అవినీతి ఆరోపణలు చేశారని అన్నారు. దీన్ని బట్టి చూస్తే ఇకపై ఆ ఆరోపణలు క్లియర్ అవుతుందని స్పష్టమవుతోంద

# వరంగల్ వచ్చే ముందు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పండి

**హైదరాబాద్ :**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 8న వరంగల్ లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ పలు ప్రశ్నలు సంధిస్తోంది. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ఇంకెప్పుడు అమలు చేస్తారని నిలదీస్తోంది. మోదీ పర్యటన నేపథ్యంలో మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. తెలంగాణ ప్రజలకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాతే వరంగల్ కు రావాలని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఇంతవరకూ అమలు చేయనందుకు మోదీ క్షమాపణ చెప్పాలన్నారు. ములుగులో ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని కేంద్రం ప్రకటించడంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 360 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని మంత్రి గుర్తుచేశారు. ఇప్పటికీ వర్సిటీ ఏర్పాటుకు సంబంధించి ఎలాంటి చర్యలు చేపట్టలేదని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ హామీ ఏమైందని మంత్రి కేటీఆర్ నిలదీశారు.. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు రిపేరింగ్ షెడ్ ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు.వరంగల్ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ.. కాజీపేటలో ఏర్పాటు చేయనున్న వ్యాగన్ మాన్యుఫ్యాక్చరింగ్ అండ్ పీరియాడిక్ ఓవర్ హాలింగ్ (పీఓహెచ్) వర్క్ షాప్, మెగా టెక్స్ టైల్ పార్క్ కు శంకుస్థాపన చేస్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేయనున్న బహిరంగ సభలో మోదీ ప్రసంగిస్తారు. ఈ సభ కోసం బీజేపీ తెలంగాణ నేతలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఇక కేసీఆర్ పతనం ప్రారంభమైనట్టే

**హైదరాబాద్ :**యుద్ధ నౌక గద్దర్ ఖమ్మంలో కాంగ్రెస్ జనగర్జన సభకు హాజరయ్యేందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ పతనం ప్రారంభమైనట్టేనని అన్నారు. కేసీఆర్ పాలన నిర్బంధపూరితంగా నడుస్తోందని విమర్శించారు. తెలంగాణ సమాజంపై నిర్బంధాలే పతనానికి నాంది అని పేర్కొన్నారు. ప్రజలు చైతన్యవంతులై ఇలాంటి నిర్బంధాలను ఛేదించుకుని బయటికి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గద్దర్ సీఎం కేసీఆర్ విధానాలను విమర్శిస్తూ అప్పటికప్పుడు పాట పాడారు. ఉపా కేసులు ఉన్నప్పటికీ తాను పాడటం మానేయలేదని స్పష్టం చేశారు. కోరుకుంటే తాను కాంగ్రెస్ పార్టీలో చేరగలనని, కానీ ఇప్పటికే తాను గద్దర్ ప్రజా పార్టీ పేరిట ఓ పార్టీ స్థాపించానని ఆయన వెల్లడించారు. తెలంగాణలో యుద్ధం మొదలైందని, ప్రజాస్వామిక పద్ధతిలో ఆ యుద్ధాన్ని ఓట్ల రూపంలోకి మలిచేందుకు ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని గద్దర్ సూచించారు.

# బద్ధ శత్రువులుగా ఉన్నోళ్లే కాంగ్రెస్‌లో చేరారు.. షర్మిల వస్తే తప్పేంటి?

**షర్మిలది మొదటి నుంచి కాంగ్రెస్ కుటుంబమేనన్న భట్టి**

**కొన్ని అనివార్య కారణాల వల్ల వాళ్లు పార్టీకి దూరమయ్యారని వెల్లడి**

**షర్మిలను కాంగ్రెస్‌లోకి తీసుకోవద్దని అంటున్న వాళ్లది వ్యక్తిగత అభిప్రాయమేనని వ్యాఖ్య**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కాంగ్రెస్ పార్టీలో షర్మిల చేరుతారన్న ప్రచారంపై ఆ పార్టీ సీనియర్ నేత భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఆమె చేరికపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్న వాళ్లపైనా పరోక్ష విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి శత్రువులుగా ఉండి, తిట్టిన వాళ్లే ఇప్పుడు పార్టీలోకి వచ్చి పనిచేస్తున్నారని.. అలాంటిది షర్మిలను తీసుకుంటే తప్పేంటని ప్రశ్నించారు.“పుట్టినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీకి బద్ధ శత్రువులుగా ఉన్న వాళు ,, పార్టీని తిట్టిన వాళ్లు ఇప్పుడు కాంగ్రెస్‌లోకి వచ్చి పనిచేస్తున్నారు. మరి షర్మిలను పార్టీలోకి తీసుకుంటే తప్పేంటి? షర్మిలది మొదటి నుంచి కాంగ్రెస్ ఫ్యామిలీ. కొన్ని అనివార్య కారణాల వల్ల ఆమె పార్టీకి దూరమయ్యారు” అని చెప్పారు. షర్మిలను కాంగ్రెస్‌లోకి తీసుకోవద్దని అంటున్న వాళ్లది వ్యక్తిగత అభిప్రాయమేనని అన్నారు.

# కాంగ్రెస్ జనగర్జన సభకు ప్రభుత్వమే అడ్డంకులు సృష్టించడం సరికాదు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ జనగర్జన సభ జరగనుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ సభకు వస్తున్నారు. అయితే ఖమ్మం సభకు బీఆర్ఎస్ అనేక అడ్డంకులు సృష్టిస్తోందని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దీనిపై స్పందిస్తూ, కాంగ్రెస్ జనగర్జన సభకు ప్రభుత్వమే అడ్డంకులు సృష్టించడం కరెక్ట్ కాదని అన్నారు. రాహుల్ గాంధీ సభకు అడుగడుగునా ఆంక్షలు విధించడం ఏంటి? కేసీఆర్ కు చెప్పేదొక్కటే... ప్రజాస్వామ్యంలో విపక్షాలకు సభలు, పోరాటాలు, ధర్నాలు నిర్వహించుకునే హక్కు ఉందని స్పష్టం చేశారు. డబ్బులు కడతామన్నా ఆర్టీసీ బస్సులను ఇవ్వలేదని, జనం ప్రైవేటు వాహనాల్లో సభకు వెళుతున్నా అడ్డుకుంటున్నారని కోమటిరెడ్డి ఆరోపించారు. “ఎక్కడ మీటింగులు జరిగినా ఆర్టీసీ బస్సులు ఉపయోగించుకోవడం సాధారణంగా జరిగే విషయమే. కానీ కాంగ్రెస్ జనగర్జన సభకు భయపడిన రాష్ట్ర ప్రభుత్వం బస్సులను ఇవ్వడంలేదు. ఇతర వాహనాలను కూడా ఆపేసి పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్నారు. ఇలా కక్ష గట్టి మరీ జనాన్ని కాంగ్రెస్ సభకు రాకుండా అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. 35 ఏళ్ల నా రాజకీయ జీవితంలో ఇలాంటి ఘటనలు ఎప్పుడూ చూడలేదు. ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే సభను సజావుగా నడిపేందుకు పోలీసులకు తగిన సూచనలు చేయాలి... లేకపోతే జరిగే పరిణామాలకు బాధ్యత ప్రభుత్వమే వహించాల్సి ఉంటుంది” అని కోమటిరెడ్డి హెచ్చరించారు. తాము ప్రజల పక్షాన పోరాడేందుకు సభలు పెట్టుకుంటుంటే ఇలా నిర్బంధం తరహా చర్యలు సరికాదని హితవు పలికారు. ఆఖరికి ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇంత నిరంకుశత్వాన్ని చూడలేదని అన్నారు. సొంత రాష్ట్రంలో ఈ నిర్బంధం ఏమిటి? అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహంతో ప్రశ్నించారు. సీఎం ఆదేశాల మేరకు పోలీసులు ఇలా చేస్తున్నారన్నది స్పష్టంగా తెలుస్తోందని, ఏదైనా జరగరానిది జరిగితే తమకేం సంబంధం లేదని స్పష్టం చేశారు. గత తొమ్మిదేళ్లుగా కాంగ్రెస్ శ్రేణులను ఎన్నో ఇబ్బందులకు గురిచేశారని, అయినప్పటికీ తాము న్యాయపరంగా పోరాడుతున్నామే తప్ప హద్దు మీరలేదని చెప్పారు. ఇప్పుడు లక్ష మంది సభకు వస్తుండడం చూసి ఓర్వలేక ఆంక్షలు విధిస్తున్నారని విమర్శించారు. ముందే హెచ్చరిస్తున్నాం... ఏం జరిగినా మాకేం సంబంధం లేదు... తెలంగాణ సమాజం అన్నీ గమనిస్తోంది అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉద్ఘాటించారు.

# ఎవడ్రా మమ్మల్ని ఆపేది?

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఖమ్మం జిల్లాలో ఈ రోజు కాంగ్రెస్ భారీ బహిరంగ సభ నిర్వహిస్తోంది. ఈ సభకు పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. అయితే సభకు వచ్చే వాహనాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుంటోందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రోడ్డుపై అడ్డుగా ఉన్న బారికేడ్లను తొలగించిన రేణుకా చౌదరి.. “మా ప్రజలు, మేము వెళ్తున్నాం.. నువ్వు ఎవడ్రా ఆపడానికి? బారికేడ్లు పెడితే భయపడిపోయి ఆగిపోతామా? పిచ్చి భ్రమలు. ఎవడ్రా మమ్మల్ని ఆపేది” అంటూ శివాలెత్తారు. పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తల్లా ప్రవర్తిస్తున్నారని రేణుకా చౌదరి ఫైర్ అయ్యారు. ఆర్టీసీ బస్సులు ఇవ్వకుండా అడ్డుకున్నారని, ఆర్టీసీ బస్సులు ఇస్తే ఎంత, ఇవ్వకపోతే ఎంత అని విరుచుకుపడ్డారు. తమ కార్యకర్తలు నడిచైనా సరే సభకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. “మేం పర్మిషన్లు అడిగాం.. నువ్వు ఇచ్చావు. ఇప్పుడు నువ్వు మనసు మార్చుకున్నావు.. కానీ మా మూడ్ ఇప్పుడు మారదు. నువ్వు బస్సులు ఇవ్వకపోతే పో.. వియ్ డోంట్ కేర్. కాళ్లతో నడిచి వస్తారు ప్రజలు. డబ్బులు ఇచ్చి మరీ మీటింగ్‌కు వెళ్లొద్దని చెబుతున్నారట అడుక్కుతినే వెధవలు” అంటూ మండిపడ్డారు.

# రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజులపాటు వర్షాలు.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రానున్న నాలుగు రోజులపాటు పలు జిల్లాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో అక్కడక్కడా అతి భారీ వర్షాలు నమోదు కావొచ్చని తెలిపింది. ఈ నెల 4 నుంచి 6 తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ నెల 5న ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, నాగర్‌కర్నూలు, జోగులాంబ గద్వాల జిల్లాల్‌ఓ అక్కడక్కడ భీరా వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. 6న ఆదిలాబాద్, కొమరంభీం ఆసీఫాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, సిద్ధిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్‌కర్నూలు, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది.ఈ మేరకు ఆయా జిల్లాలకు పసుపు రంగు (ఎల్లో అలర్ట్ ) హెచ్చరికలను జారీ చేసింది.ఈ ఏడాది జూన్ 22న ఆలస్యంగా నైరుతి ప్రవేశించినా ఇప్పటి వరకు చెప్పుకోదగిన వర్షాలు కురవకపోవడంతో వ్యవసాయంపై రైతులు బెంగపెట్టుకున్నారు. జూన్ నెలలో 12.5 సె.మీ వర్షపాతం కురవాల్సి ఉన్నప్పటికీ 50శాతం కంటే తక్కువగా కేవలం 5.5 శాతం వర్షపాతం మాత్రమే నమోదయింది. అయితే జులైలో రాష్ట్ర వ్యాప్తంగా వానలు జోరందుకుంటాయని వాతావరణశాఖ వెల్లడించింది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాల కదలికలు చురుకుగా ఉన్నాయని, ఈ నెలలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. జులై నెలలో తెలంగాణలో సాధారణం 24.44 సెం.మీ కంటే 10శాతం అధికంగా వర్షాలు కురుస్తాయని రైతులకు తీపికబురు చెప్పారు.

# కెసిఆర్ కిట్ పైసలు ఇస్తాలే

- సరిగ్గా అమలు కాని కేసీఆర్ కిట్ పథకం
- కేవలం కిట్లకు పరిమితమైతున్న సర్కార్
- ఏడాదిగా బాలింతలకు అందని నగదు
- అందరి నోట అదే మాట



**కంగ్టి శుభ తెలంగాణ :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన కెసిఆర్ కిట్ పథకం అమలు మసకబారుతోంది కేవలం కిట్ల పంపిణీకే సర్కార్ పరిమితమవుతోంది. ఈ స్కీమ్ లో భాగంగా ఇచ్చే నగదు పంపిణీ అయిపోయింది.సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో బాలింతాలను అడిగితే ఆడబిడ్డకు జన్మనిస్తే 13 వేల రూపాయలు.మగ బిడ్డకు జన్మనిస్తే 12 వేల రూపాయల చొప్పున తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకం అందిస్తోంది. నగదు రూపంలో వారి ఖాతాల్లో జమ చేస్తోంది.నాలుగు ఏళ్ళు గడుస్తున్నా కూడా అందని డబ్బులు బాలింతలకు అండగా నిలిచే కేసీఆర్ కిట్టు పథకం లబ్ధిదారులకు అందడం లేదు. పేద గర్భిణి స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో బిడ్డకు జన్మనిచ్చిన సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ కిట్ పథకం ద్వారా లబ్ధిదారులకు రావాల్సిన డబ్బులు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆసుపత్రుల చుట్టూ ఆశ వర్కర్ల చుట్టూ తిరిగి తిరిగి నిరాశతో లబ్ధిదారులు వెనుదిరుగుతున్నారు. ప్రసవించి ఏడాది గడుస్తున్నా రావల్సిన ప్రభుత్వ ప్రోత్సాహకం అందకపోవడంతో మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము ఆసుపత్రి సిబ్బందిని అడిగితే పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని లబ్ధిదారులు అంటున్నారు. పేద గర్భిణీ మహిళలకు ఆర్థికంగా ఎంతో కేసీఆర్ కిట్ పథకం తోడ్పాటునందిస్తుందని భారీగా ప్రచారం చేసిన ప్రభుత్వం కిట్టును మాత్రమే అందించి ఇంటికి పంపుతున్నారని..వారికి రావల్సిన డబ్బులను పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులకు చెందాల్సిన నగదును వారి ఖాతాలో జమ చేయాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

## రోడ్డు వెడల్పు,సెంట్రల్ లైటింగ్ పొడవు పెంచాలని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి వినతి



**శుభ తెలంగాణ :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మున్సిపల్ కేంద్రంలో,మెండోరా మండల కేంద్రంలో కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు,సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి ఇప్పటికే ప్రారంభించారని అందుకు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి మేండోరా మండల కేంద్రం ప్రజా ప్రతినిధులు, భీంగల్ మున్సిపల్ కౌన్సిలర్లు,వి.డి.సి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా భీంగల్ మున్సిపాలిటీ కేంద్రంలో మరో 450 మీటర్ల పొడవు,మెండోరా మండల కేంద్రంలో మరో 200 మీటర్లు సెంట్రల్ లైటింగ్,రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని మంత్రికి మెండోరా ప్రజా ప్రతినిధులు,భీంగల్ మున్సిపల్ కౌన్సిలర్లు,వి. డి.సి సభ్యులు ఆదివారం నాడు హైదరాబాద్ లో మంత్రి వేముల కు వేరు వేరుగా వినతి పత్రం అందజేశారు. మంత్రి అందుకు సానుకూలంగా స్పందించి ప్రయత్నం చేస్తానని అన్నారు.

## కాడ్లుర్ గ్రామంలో అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది



**టేక్మాల్ శుభ తెలంగాణ :**మెదక్ జిల్లా మండల పరిధిలోని కాడ్లుర్ గ్రామంలో సర్వాయిపాపన్న మోకు దెబ్బ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గ్రామ కమిటీ అధ్యక్షులు వేల్పుగొండ అంజ గౌడ్. ఉపాధ్యక్షులు ముస్లాగారి అంజా గౌడ్. ప్రధాన కార్యదర్శి వెల్పుగొండ.రామకృష్ణ గౌడ్. కోశాధికారి ముస్లాగారి. రవి గౌడ్. సహాయ కార్యదర్శి వెల్పుగొండ. శ్రీనివాస్ గౌడ్. వీరిని గ్రామ గౌడ సంఘం పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

గ్రామ అధ్యక్షులు అంజ గౌడ్. మాట్లాడుతూ గౌడ జాతి హక్కుల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు గౌడ జాతి పరిరక్షణ కోసం మనమందరం కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు ప్రభుత్వం ద్వారా అందించే పథకాలను గౌడన్నలకు అందించే విధంగా కలసికట్టుగా ఉండాలని అన్నారు అలాగే నన్ను గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు అందరికీ రుణపడి ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం కుల పెద్దలు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి బోనాల మహోత్సవం





**రాయికోడ్ శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో కొలువుదీరిన శ్రీరేణుక ఎల్లమ్మ తల్లికి ఆషాఢమాసంను పురస్కరించుకుని ఆదివారం గ్రామస్తులు ప్రత్యేక పూజాకార్యక్రమలు నిర్వహించి,డప్పుచప్పుళ్లతో శివసత్తుల పునకాలు, పిల్లలు,పెద్దలు,యువకుల నృత్యాల నడుమ పురవీధులగుండా ఊరేగింపు నిర్వహించి మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించడం జరిగింది,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు,అనంతరం అమ్మవారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## సుశ్రుత పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**శుభ తెలంగాణ :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల పరిధిలోని వన్నెల్ (బి) గ్రామంలో ఆదివారం సుశ్రుత పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా డాక్టర్ గణేష్ రెడ్డి, డాక్టర్ మౌనిక రెడ్డిలు పలు రకాల వ్యాధులకు సంబంధించి రోగులకు వైద్య పరీక్ష చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబ్బులు పెట్టి ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేసుకోలేని నిరుపేదల కొరకు ఈ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పేదలకు సహాయం చేసే ఉద్దేశంతో ఇకముందు కూడా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని ఈ వైద్య శిబిరానికి సహకరించిన స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఖమ్మం కాంగ్రెస్ పార్టీ సభకు అడుగడుగునా అడ్డంకులు





- పొంగు లేటి ఖమ్మం సభకు ,బయ్యారం లో పోలీసులు పికెటింగ్
- ఆర్టిఓ వాహనాల తనిఖీ...

**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.. మండలంలో సత్యనారాయణ పురం , గార్ల క్రాస్ రోడ్డు వద్ద ఖమ్మం లో కాంగ్రెస్ పార్టీ పొంగు లేటి బారీ బహిరంగ సభకు వాహనాలు వెళ్లకుండా పోలీసులు , సిఐ బాలాజి , ఎస్ ఐ రమాదేవి, ఆర్టిఓ రమేష్ రాథోడ్ తమ సిబ్బందితో వాహనాల తనిఖి చేసి, పికెటింగ్ నిర్వహించారు. దీనితో వాహన దారులు గంటల తరబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు . మరి కొన్ని వాహనాలు ఆర్టి ఓ అధికారిని చూసి ఎక్కడి వాహనాలు అక్కడే ఆపి, కార్యకర్తలను దింపి, వాహనాలను వెనుకకు వెళ్లి నట్లు సమాచారం. మండల కాంగ్రెస్ నాయకులు సిఐ , ఎస్ఐ , ఆర్టిఓ అధికారులలతో తీవ్ర వాగ్వి వాదానికి దిగినట్లు సమాచారం . జూన్ 30 న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ స్టేడియం లో పోడు భూముల పట్టాల పంపిణి కార్యక్రమంలో ఐటి , మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్ హజరై కార్యక్రమాలు అట్టాహసంగా , అధికార పార్టి నేతలు ప్రభుత్వ బస్సులు , ప్రయివేటు వాహనాలలో జనం తరలి వెళ్లుచున్న సందర్బంగా అక్కడ లేని ఆంక్షలు కాంగ్రెస్ పార్టి కి, పొంగులేటి సభకు నిర్బందాలు సృష్టించడం ఎందుకని మండల ప్రజలు అధికారుల పని తీరుపై మండి పడుతున్నారు. సభను సక్సెస్ కాకుండా నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు ఎమ్మేల్యే ఇతర అనుచర గణం , పోలీసులను , రోడ్డు రవాణా శాఖ అధికారులకు ఫోన్ లు చేసి వాహనాలలో పొంగు లటి సభకు జనం తరలి వెళ్లకుండా ఆటంకం ఏర్పరచడానికి చేసినట్లు ఆ పార్టి నేతలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. అదే విదంగా సిఎం కేసిఆర్ అదేశాల ప్రకారం ఇంటలిజెన్స్ , ఎస్బి అధికారులు ఎన్ని వాహనాలు వెల్లుచున్నాయి . ఎంత మంది జనం తరలివెలుతున్నారు . ఎవరెవరు పొంగులేటి వర్గంనకు సహకరిస్తున్నారో పేర్లతో సహా తదితర అంశాలపై నమోదు చేసినట్లు సమాచారం . మండలంలో స్వచ్ఛందంగా వేలాదిగా ఖమ్మం పొంగులేటి గర్జన సభకు వెల్లడం పోలీసుఅధికారులు నిర్బందంతో , బిఆర్ ఎస్ పార్టీ పై వ్యతిరేఖంగా నినాదాలు చేస్తూ , కాంగ్రెస్ పార్టీ అనుకూలంగా నినాదాలు చేస్తూ సభకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మిర్యాల పెంట ఎంపిటిసి సనప సోమేష్, రామచంద్రా పురం సర్పంచ్ పోలే బోయిన వెంకటేశ్వర్లు , ఇతర నాయకులు భద్రయ్య, శ్రీనివాస్ , వెంకటేశ్వర్ రావు , కంబాల ముసలయ్య, రాస మల్ల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

## ఎనిమిది రోజులైనా లభించని కృష్ణయ్య ఆచూకీ

ఆందోళనలో కుటుంబ సభ్యులు, బంధువులు



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :** ఇంటి నుంచి వెళ్లిన బాధితుడు కృష్ణయ్య ఎనిమిది రోజులు గడచిన ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కొందుర్గ మండలం విశ్వనాథపూర్ గ్రామానికి చెందిన కే.కృష్ణయ్య (37) గత ఆదివారం 25 న ఉదయం 8:30 గంటల సమయంలో మతి స్థిమితం లేక బీఎన్ రెడ్డి నగర్ టీకేఆర్ కాలేజ్ బస్టాండ్ దగ్గర తప్పిపోయారని కుటుంబ సభ్యులు తెలిపారు. గత మే 31న రోడ్డు ప్రమాదం జరగగా, శాస్త్ర చికిత్స జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. కూలి, నాలి చేసుకుని బ్రతికే కృష్ణయ్య ఎనిమిది రోజులుగా బంధువులు తెలిసిన వారి వద్ద వెతికినా సమాచారం దొరకలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికి ఆచూకీ లభించలేదు. కృష్ణయ్య ఆచూకి తెలిసినవారు 9849439783, 9505649114, 7032438174 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు కోరారు. ఆచూకీ తెలిపిన వారికి తగిన పారితోషికం అందిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

# అధికార బలం అండగా ప్రజల పై దాడులు

**ప్రజలపై దౌర్జన్యాలు చేస్తున్న అధికార పార్టీ నాయకుడు**

**పాత బోడుప్పల్ ప్రజలకి వివిధ కాలనీల ప్రజలకు గొడవ పెడుతున్న దానగళ్ళ యాదగిరి**

**మాట్లాడితే బతుకువచ్చినోలు అని బెదిరింపులు**

**విపరీతంగా అక్రమాలకు అలవాటై మద్యం సేవించి దాడులు చేస్తున్న దానగళ్ల యాదగిరి**

**మేడిపల్లి, శుభ తెలంగాణ :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 13వ డివిజన్ కార్పొరేటర్ భర్త దాన గళ్ళ యాదగిరి, అనుచరులతో అర్ధరాత్రి దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ టు అధ్యక్షులు బైరిగొండ మల్లేష్, అతని కుటుంబం పై దాడి చేశాడు. నోటికొచ్చినట్టు దుర్భాషలాడుతూ అడ్డొచ్చిన వారిని తన అనుచరులతో దాడి చేశాడు . ఈ దాడి లో తీవ్రంగా గాయపడిన మల్లేష్ కుటుంబాన్ని స్థానికులు అర్ధరా త్రి ఆర్. బి. ఎం హాస్పిటల్ కు తరలించారు. ఆదివారం ఉదయం దేవేందర్ నగర్ కాలనీ ప్రజలు సుమారు 150 మందికీ పైగా మల్లేష్ ఇంటికి చేరుకొని పరామర్శించారు.అలాగే మల్లేష్ వెన్ను దండుగా మేము ఉంటామంటూ,కాలనీవాసులు అంత కలిసిదానగాళ్ల యాదగిరి తన అనుచరులపై మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బైరిగొండ మల్లేష్, మాట్లాడుతూ. దాన గళ్ళ యాదగిరి, కోసం ఓట్ల సమయంలో ఇంటింటికి తిరిగి కాళ్ళు మొక్కి ఓట్లు వేయించి తన భార్యను కార్పొరేటర్ గెలిపించుకుంటే, ఈ మధ్యకాలంలో అనేక అరాచకాలు పాల్పడుతు న్నారని పేద ప్రజలను మోసం చేస్తున్నాడు. అడ్డొచ్చిన వారిపై దానగాళ్ల యాదగిరి అనుచరులతో దాడులు చేయించడం ఈ మధ్యకాలం చాలామందిని బెదిరింపుల కు గురిచేస్తూన్నాడు .శనివారం కాలనీలో ఒక వ్యక్తికి మంచినీటి సరపర కోసం కాలనీ అధ్యక్షుని గా నా దృష్టికి రావడంతో అధ్యక్షులు మల్లేష్ కార్పొరేటర్ భర్త యాదగిరిని, కలిసి చెప్పడం జరిగింది. కార్పొరేటర్ భర్త యాదగిరి, రోడ్డు కటింగ్ చేయాలి కదా అందుకు 25వేల రూపాయలు తీసుకో అని చెప్పినాడు, ఈ పని రాత్రిపూట చేయమని చెప్పినాడు,నేను ఆ ఇంటి యజమానికి యాదగిరి చెప్పిన విషయం అతనికి చెప్పినాను. ఇంటి యజమాని శనివారం రాత్రి రోడ్డు తవ్వకం చేపట్టడంతో రాత్రి యాదగిరి ,పుట్టినరోజు కావడంతో అతనికి రాత్రి కేక్ కట్ చేసి ఎక్కడి వాళ్ళం అక్కడి వెళ్లిపోయాం ఈ రోడ్డు తవ్వుతున్నప్పుడు మల్లేష్ తవ్వుతున్న వ్యక్తి దగ్గరికి వైపు వచ్చి ఇక్కడ పైపు ఉందని చెప్పడంతో అంతలోనే దాన గళ్ళ యాదగిరి, నా వద్దకు వచ్చి నోటికొచ్చినట్టు దూర్భాబాషలాడుతూ నాపై 30 మంది అనుచరులతో దాడి చేయడం జరిగింది. అడ్డు వచ్చిన కొంతమందిని మరియు నా భార్య నా కొడుకును విపరీతంగా కొట్టి చంపే ప్రయత్నం చేయడం జరిగింది. అంతలోనే దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 1 అధ్యక్షులు భగవంతులు, గొడవ ఆపడంతో అతనిపై కూడా దాడి చేశారు స్వల్పంగా గాయల్పాలైన్నాడు.అడ్డు వచ్చిన వారిని తన అధికార బలంతో ధన బలం తో అందరిని బెదిరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. దానగాళ్ల యాదగిరి అతని అనుచరులపై చట్ట రీత్యా చర్యలు చేపట్టాప లని వారు మేడిపల్లి పోలీస్ వారిని కోరినారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు జెన్న రాజు, కురుమ కుల అధ్యక్షులు వాసూరి ఉప్పలయ్య, దేవేందర్ నగర్ మాజీ అధ్యక్షులు నరసమ్మ, జెన్న ధర్మయ్య, మాల కిష్టయ్య, భూపాల్,జెన్న నాగరాజు, భాస్కర్, దయ్యాల మహేష్, శంకర్, సోమలు, స్వామి, సత్తయ్య, మమత, మాదేవి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మొండి గౌరెల్లిలో ముదిరాజ్ సంఘం భవనం ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**యాచారం మండలంలోని మొండి గౌరెల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈగల దశరథ అధ్యక్షతన ఆదివారం ముదిరాజ్ సంఘం భవనం, జండా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బండిమీద కృష్ణ,ఎంపీటీసీ తాంద్ర లక్ష్మమ్మ హాజరై జెండా ఎగరేసి భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముదిరాజ్ సంఘానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ముదిరాజుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది. అలాగే ముదిరాజులకు భవనం సంఘం వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో

ఉప సర్పంచ్ మేకల యాదిగిరిరెడ్డి ,మండల కమిటీ సభ్యులు బిక్షపతి ,ముదిరాజ్ సంఘం కమిటీ ఉపాధ్యక్షులు మేకల యాదయ్య ముదిరాజ్ ,ప్రధాన కార్యదర్శి తెరటి భరత్ కుమార్ ముదిరాజ్ ,మాదం జంగయ్య ముదిరాజ్,గుడాల వెంకటేష్ ముదిరాజ్, వార్డు మెంబర్ మొగిలి అంజమ్మ వెంకట్ రెడ్డి, ఎట్టి లక్ష్మయ్య, కుంటి రేణుక పాండు యాదవ్,గ్రామ పెద్దలు కొలను మల్లారెడ్డి, గుర్రం శేఖర్ రెడ్డి, తాంద్ర రవీందర్ ,గోడుకొండ్ల ప్రవీణ్, కట్టెల కృష్ణయ్య, సంఘం సభ్యులు గంగనమోని కృష్ణయ్య మాదం బుచ్చయ్య సంఘం బాలయ్య, యాదయ్య, పెద్దమ్మ యాదయ్య పాండు, యారా శీను మహేష్, జగన్ ,గంగనమోని రమేష్, యాదగిరి, పెద్దమ్మ శేఖర్, కర్నాటి నరేష్, సంగం మధు, శ్రీకాంత్, మేకల శివ, కృష్ణయ్య , ముదిరాజ్ ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

# పిఓడబ్ల్యు సంధ్యపై ఉపాకేసు ప్రభుత్వ కుట్ర.






- ప్రశ్నించే గొంతులను బంధించే కేసీఆర్ ఫ్యాసిస్టు చర్యలకు స్వస్తి చెప్పాలి.
- తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాధంశెట్టి నాగేశ్వరరావు

**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.. పి ఓ డబ్ల్యు జాతీయ కన్వీనర్ సంధ్య,ప్రొ.హరగోపాల్, ప్రొ.పద్మజాషా,గద్దం లక్ష్మణ్, తదితర 152 మందిపై ములుగు జిల్లా తాడువాయి పోలీసులు ఉపాకేసును నమోదు చేయడం వెనక ముఖ్యమంత్రి జోక్యం ఉందని, సంధ్య తదితరులపై పెట్టిన ఉపకేసులను వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం(ఐఎఫ్టియు) రాష్ట్ర అధ్యక్షులు మాధంశెట్టి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.ఈరోజు కొత్తపేటలో తాడ్వాయి ఉపా కేసును నిరసిస్తూ పోస్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాకేసులను తెలంగాణ రాష్ట్రంలో విచ్చలవిడిగా కెసిఆర్ ప్రభుత్వం వినియోగిస్తూ ఉందని 2015లో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీకి చెందిన 87 మందిపై ఆళ్లపల్లి పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేశారని వివరించారు.నాటినుండి 10 కేసుల వరకు రాష్ట్రంలో ఉపాకేసులు నమోదు చేశారని ఆయన తెలిపారు. ములుగు జిల్లా తాడ్వాయి ఉపా కేసులో రెండు మూడు ఏళ్లక్రితం చనిపోయిన వారిని,నాలుగైదు సంవత్సరాలుగా జైల్లో ఉన్నవారినినిందితులుగానమోదుచేయబడటం వెనక రాజకీయ కుట్ర దాగిఉందని ఇది పక్కా కుట్రకేసేనని వివరించారు.గత 40 ఏళ్లుగా మహిళా సమస్యలపైపోరాడుతున్న లిపిఓడబ్ల్యు జాతీయ కన్వీనర్ కామ్రేడ్ సంధ్య తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కాలికి బలపం కట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ఉద్యమాన్ని బలోపేతం చేసిందని నేటి ముఖ్యమంత్రి కేసీఆర్ తో కలిసి అనేక ధర్నాలు, ఉద్యమాలు,వేదికలపై పోరాడిందన్నారు. టిఆర్ఎస్ అధ్యక్షుడిగా ఉన్న కెసిఆర్ కు ముఖ్యమంత్రి పదవి భిక్షను పెట్టడానికి కారణం సంధ్య, ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ అని ఆయన వివరించారు.

సంధ్య తదితరులపై ములుగు పోలీసులు పెట్టిన ఉపాకేసులు ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వంగూరి వెంకన్న,పెనుగొండ రమణయ్య, కుంజ నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో ములుగు జిల్లా తాడ్వాయి పోలీసులు పి ఓ డబ్ల్యు జాతీయ కన్వీనర్ సంధ్య పై పెట్టిన ఉపచట్టాన్ని ఎత్తివేయాలని మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సుద్దరేవు గ్రామంలో పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉకే పద్మ, ధను సరి కుమారి, నిర్మల దేవి, ఆదిలక్ష్మి, కృష్ణకుమారి, కనకమ్మ, పి వై ఎల్ నాయకులు చిన్న లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాల్ మండల కేంద్రం చేయాలి

- నేనావత్ సుమన్ నాయక్
- బీజేపీ ఎస్టీ సెల్ అసెంబ్లీ కన్వీనర్ దేవరకొండ నియోజకవర్గం



**శుభ తెలంగాణ** :రాష్ట్రంలోని నలుమూలల నుంచి కొత్త మండలం ఏర్పాటు చేస్తున్నారు అని తరచుగా రోజూ మనం వింటూనే ఉన్నాం కానీ మాల్ మండలం ఏర్పాటుకు అన్ని రకాల అర్హతలు ఉన్న మరీ మాల్ మండలం కేంద్రంగా ఏర్పాటుకు మోక్షం ఎప్పుడో స్థానికంగా ఉండే పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు, మేధావులు, వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, అన్ని వర్గాల ప్రజలు, యువకులు అందరూ కలిసి ఐకమత్యంతో సమిష్టిగా నిర్ణయం తీసుకొని భవిష్యత్తు కార్యాచరణను రూపొందించి.. మాల్ ను అతిత్వరలో మండల కేంద్రముగా ఏర్పాటు చేయాలి అని కోరుతున్నారు
మనందరి కోరిక కూడా అతిత్వరలోనే తప్పకుండా నెరవేరుతుందని చెప్పారు

## బోడ్మట్ పల్లి టూ జోగిపేట వయా-దాదాయపల్లి కుసంగి మీదుగా ఆర్టీసీ బస్సు నడపండి సార్



**శుభ తెలంగాణ :**మెదక్ జిల్లా మండల పరిధిలోని అనేకమంది విద్యార్థిని విద్యార్థులు రైతులు వ్యాపారులు రోజువారి కూలీలు ఎంతోమంది ఆర్టీసీ సౌకర్యం లేక చాలా ఇబ్బంది పడుతున్నారు బోడ్మట్ పల్లి బర్దిపూర్ ఎక్స్ రోడ్ ముస్లాపూర్ పెద్దాపూర్ ఎక్స్ రోడ్ దాదాయిపల్లి మల్కాపూర్ కుసంగి చింతకుంట అన్నాసాగర్ జోగిపేట వరకు ఆర్టీసీ బస్సు సర్వీసు నడిపిస్తే విద్యార్థులకు రైతులకు వ్యాపారులకు ఎంతో ఉపయోగపడుతుందని టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్ మరియు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ అన్నారు ఈ రూట్ లో ఆర్టీసీ బస్సు సర్వీసు లేక విద్యార్థులు ప్రతిరోజు నాలుగు కిలోమీటర్లు కాలినడక నడవవలసి వస్తుందని ఈ ఆర్టీసీ బస్సు సర్వీసు అందుబాటులోకి వస్తే అందరికీ మేలు జరుగుతుందని అన్నారు మెదక్ డిఎం త్వరలో కలిసి లిఖితపూర్వకంగా లెటర్ రాసి ఇస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్ అందోల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పిట్ల మల్లేశం సీనియర్ నాయకులు ఎల్లంపల్లి సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కే సంగమేశ్వర్ గౌడ్ మండల సీనియర్ నాయకులు ఆర్ అంజయ్య కుసంగి మాజీ ఉపసర్పంచ్ నారాయణ గౌడ్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన 2008-09 టెన్త్‌బ్యాచ్



**అశ్వాపురం శుభ తెలంగాణ :**అశ్వాపురం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన ఇసంపల్లి లింగన్న గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించారు. కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాన్ని చిన్న నాటి స్నేహితులు మేము ఉన్నామంటూ...... .2008-2009 అశ్వాపురం ప్రభుత్వ హైస్కూల్ పదవ తరగతి చదివిన లింగన్న చిన్ననాటి మిత్రులు ఆదివారం దశదినకర్మలకు హాజరై కుటుంబ సభ్యులకు రూ 30,000 చెక్కును అందజేశారు. స్నేహితులు చూపిన ఔదార్యాన్ని చూసి మండల ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

ఈ కార్యక్రమంలో గొల్లపల్లి నరేష్, మురికిపూడి నాగరాజు, అశోక్, సతీష్, సంపత్, అనిల్, ప్రదీప్, యాకయ్య, గణేష్, సైదులు, దుర్గారావు. ఉసికల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పేకాటస్ స్థావరంపై దాడి ఆరుగురు వ్యక్తుల అరెస్ట్



**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట పట్టణంలో ఆవుల దొడ్డి వెనకాల, ఓగెర వాగు కట్ట పై పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులనుపట్టణ పోలీసులు ఆదివారం నాడు పట్టుకున్నారు. వారి వద్ద నుండి 4860? రూపాయలు పట్టుకోవడం జరిగినది. ఈ సందర్భంగా సిఐ రాజేశ్వరరావు మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఇలాంటి వాటిని ప్రోత్సహించడం గాని చేయటం కానీ జరిగితే అవి నా దృష్టికి వస్తే వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## మాజీ డిఈ చేరెడ్డి మనువడి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బహుజన పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు



**గిద్దలూరు శుభ తెలంగాణ :**ఆల్ ఇండియా బిల్డర్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా కార్యదర్శి మరియు మాజీ డిఈ చేరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి మనుమడి పుట్టినరోజు వేడుకలు ప్రకాశం జిల్లా గిద్దలూరు లోని సీతారామ కళ్యాణ మండపం లో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి బహుజన పరిరక్షణ సమితి వ్యస్తాపకులు హాజరయ్యారు.ముందుగా బహుజన చేరెడ్డి మనువడిని ఆశీర్వాదించారు.తదుపరి వారు ఆతిథ్యం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్యేలు బహుజన పరిరక్షణ సమితి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ ఉద్యోగులు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### పేట ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ గా

## ఇందిర మారెళ్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం

**శుభ తెలంగాణ :**ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఇందిర మారెళ్ల, సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన రాయిని హరితా ను పలువురు అభినందించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గత సంవత్సరం ఇన్నర్ వీల్ క్లబ్ వారి ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమాలను గత సంవత్సర ప్రెసిడెంట్ గా పని చేసిన రాజ్యలక్ష్మి వివరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డాక్టర్ కందిమళ్ళ జయమ్మ , కొమ్మినేని వీరశంకరరావు , డాక్టర్ ముద్దన రమేష్ , ఇన్నర్ వీల్ చైర్మన్ కోలా విజయలక్ష్మి హాజరయ్యారు డాక్టర్స్ డే సందర్భంగా చిలకలూరిపేటకి ఎనలేని వైద్య సేవలు అందిస్తున్న సీనియర్ డాక్టర్లు, డాక్టర్ కందిమళ్ళ జయమ్మ , డాక్టర్ కొమ్మినేని వీర శంకర్ రావు , డాక్టర్ ముద్దన రమేష్ కు ఘనంగా సన్మానం చేసారు. అనంతరం ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టిన మారెళ్ళ ఇందిర మాట్లాడుతూ ఇన్నర్ వీల్ స్థాపించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ సంవత్సరం మా టీమ్ ఆధ్వర్యంలో ఉమెన్ ఎంపవర్మెంట్, సేవ్ సాయిల్, ఎన్విరాన్మెంట్ ప్రాజెక్ట్స్, మరిన్ని చెట్లు నాటడంతో పాటు ప్రజల్లో వీటిపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తామని, ఇన్నర్ వీల్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజలకు సేవ చేస్తామని తెలియజేశారు కారుమంచి శివరావు వారి సతీమణి సరళా దేవి జ్ఞాపకార్థం 25000/- రూపాయలు, డాక్టర్ వీర శంకరరావు గారు 10000/- రూపాయలు,మారెళ్ల అప్పారావు గారు మొక్కలు నాటే కార్యక్రమానికి 10116/-, యలమంచిలి నవీన గారు కుట్టు మిషన్ ను ఇన్నర్ వీల్ క్లబ్ కు విరాళంగా అందించారు మరియు ఇన్నర్ వీల్ ఆధ్వర్యంలో ఇద్దరు పిల్లలకు పది వేల రూపాయల స్కాలర్ షిప్ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులతోపాటు రోటరీ క్లబ్ చిలకలూరిపేట, రోటరీ క్లబ్ పండరీపురం, ఓయాసిస్ సభ్యులు, అసిస్ట్ సభ్యులు, పలువురు డాక్టర్స్ పాల్గొన్నారు

## ఇంటింటికీ బిజెపి సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకెళ్లడం




**శుభ తెలంగాణ :** చింతపల్లి మండలంలోని గొడుకొండ్ల (మాల్)బూత్ లో మేరా బూత్ సబ్సే మజ్బూత్
కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్ర ఇంఛార్జి కాసాజు బ్రహ్మచారి ఆధ్వర్యంలో ఇంటిటికీ బీజేపీ సంక్షేమ పథకాలు గురించి ప్రజల్లోకి తీసుకెళ్లారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్ణాటక నుండి విచేసిన పార్టీ విస్తారక్ రఘు రామ్ మండల అధ్యక్షులు శివర్ల రమేశ్ యాదవ్

మాట్లాడుతూ బూత్ అధ్యక్షులు తమ తమ బూతులలో బిజెపి పార్టీ బలోపేతం చేయాలని, అలాగే నరేంద్ర మోడీ గారి 9 ఏళ్ల పాలనలో బిజెపి సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేయాలని దశాదిశా నిర్దేశం చేయడం జరిగింది శక్తి కేంద్రం ఇంఛార్జి బూత్ అధ్యక్షుల అధ్వర్యంలో లో గోడుకొండ్ల (మాల్)శక్తి కేంద్ర పరిధిలోని 1,2,3,4 బూత్ లలో ఇంటిటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించి మోడీ గారి పథకాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల సహ ఇంఛార్జి తిరుపతి గౌడ్ సీనియర్ నాయకులు గొట్టే పర్వతాలు,కనిగిరి గోవర్ధన్,సుమన్ నాయక్,బాల్ రాజు, గోవింద రాజు,లక్ష్మణ్ ,క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లిని మర్యాద పూర్వకంగా కలిసిన కన్వాయిగూడెం బి ఆర్ ఎస్ నాయకులు.



**శుభ తెలంగాణ :**హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో కన్వాయిగూడెం చెందిన 35మంది నాయకులు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు అమెరికా పర్యటనకు త్వరలో వెళ్ళనున్న సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి ముందస్తుగా పుట్టిన రోజు (జులై 04) శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చం అందించారు. అదేవిధంగా కన్వాయిగూడెం అభివృద్ధి గురించి మంత్రి తో మాట్లాడారు సానుకూలంగా స్పందించి. పెద్దవ%శీ%గర . గట్ల%శీ%కుట. కాన్వాయ్ గూడెం. నరవైన గూడెం. వాయిలాల వరకు పనులు ప్రారంభించడం జరుగుతుందని మంత్రిగారు తెలపడం జరిగింది రాయకుంట తండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు 12 లక్షల సిసి రోడ్ లు మంజూరు ఇప్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కాసాని కుమార్ యాదవ్. పెద్ద వంగరయూత్ అధ్యక్షులు కాసాని హరీష్ యాదవ్. మండల ఉపాధ్యక్షులు జనగాం సత్యనారాయణ. ఉప సర్పంచ్ తండాల చంద్రయ్య. సీనియర్ నాయకులు. మద్దెల ఆంజనేయులు. కర్ర అశోక్ రెడ్డి. పెల్లి నరసింహారెడ్డి. ముత్యం ఆంజనేయులు. కాసాని సోమన్న. కాసాని బుచ్చయ్య. తండాల సమ్మన్న. వీరయ్య.కాసాని పెద్ద బుచ్చియ్యా ముఖ్య కిషన్. యాకూబ్. ఠాగూర్. మల్లేష్. తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మంలో కాంగ్రెస్ జోరు జనగర్జన సభలో కొత్త హుషారు

- రాహుల్ గాంధీ సమక్షంలో హనుమండ్ల ఝాన్సీ రెడ్డి రాజకీయ రంగప్రవేశం
- తరలి వెళ్లిన పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**శుభ తెలంగాణ :** పాలకుర్తి నియోజకవర్గం నుండి ఎర్రబెల్లి దయాకర్ రావు కి పోటీగా కాంగ్రెస్ ఎమ్మెల్యే గా రాజకీయ రంగప్రవేశం చేస్తున్న %చీ=×% హనుమండ్ల ఝాన్సీ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆమె వెంట తరలి వెళ్లిన పెద్దవంగర మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండలం అధ్యక్షులు ముద్దసాని సురేష్ మరియు ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బి ఆర్ ఎస్ పార్టీ పతనం అయ్యి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఝాన్సీ రెడ్డి ని పాలకుర్తి గడ్డ మీద అత్యధిక మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ జెండా రెపరెపలాడించి అసెంబ్లీకి పంపుతామని, జెండా ఊపి జనగర్జన సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు బీసు హరికృష్ణ యూత్ ఉపాధ్యక్షులు పబ్బతి సంతోష్ పెద్దవంగర గ్రామ అధ్యక్షుడు అనపురం వినోద్ అనపురం శ్రీను సీతారాములు సమ్మయ్య ఊట్ల నర్సిరెడ్డి గొట్టిముక్కుల అశోక్ రెడ్డి డోనాల కర్ణాకర్ రెడ్డి దుర్సొజు సతీష్ జానీ ఆవుల మహేష్ యాదవ్ చంటి సంతోష్ నరేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 241 ప్రైవేట్ స్కూళ్లకు షోకాజ్ నోటీసులు

**శుభ తెలంగాణ :**పల్నాడు జిల్లాలోని 241 ప్రైవేట్ పాఠశాలలకు జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు సత్తెనపల్లి డిప్యూటీ డీఈవో వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పాఠ్య పుస్తకాలకు సంబంధించి 5శాతం చలానా తీయాలని చెప్పామని, అయితే కొందరు ఇంకా ఆ ప్రక్రియ పూర్తి చేయకపోవడంతో షోకాజ్ నోటీసులు ఇచ్చి సమాధానం చెప్పాలని ఆదేశించామన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com